4. ప్రణాళికలు: విజయాలు, అపజయాలు

- 1951 ఏప్రిల్ నుంచి పంచవర్ష ప్రణాళికలను అమలుచేయడం ద్వారా మన దేశంలో ప్రణాళికా బద్ధమైన ఆర్థికాభివృద్ధికి పునాది వేసారు.
- 1950 లో ప్లానింగ్ కమిషన్ ఏర్పడింది.
- నిర్దిష్టకాల పరిమితితో నిర్ణయించుకున్న లక్ష్యాలను సాధించేందుకు హేతుబద్ధంగా, కేంద్రీకృత ఆర్థిక నిర్ణయాధికారం ద్వారా సమన్వయం చేసే వ్యూహాలను ''ఆర్థిక ప్రణాళిక'' అంటారు.
- జాతీయాదాయం పెంచడం, ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపర్చడం, పారిశ్రామికీకరణను వేగవంతం చేయడం, ఉపాధికల్పన, ఆదాయ అసమానతలను తగ్గించడం మొ।।నవి మన ప్రణాళికల లక్ష్యాలు.
- ఆర్థికాభివృద్ధి, పెరుగుదల, స్థిరత్వం, పంపిణీన్యాయం, సమ సమాజ స్థాపన మొ।। ప్రణాళికల ప్రధాన లక్ష్యం.
- రాజ్యాంగంలో ప్రభుత్వ విధానాన్ని నిర్దేశించిన సూత్రాల మీద ఆధారపడి భారతదేశంలో ప్రణాళికలు రూపొందాయి. సమ సమాజస్థాపన ఈ ప్రణాళికలకు మూలం. సమాజంలో తక్కువ స్థాయి వర్గాలకు, శోషిత వర్గాలకు అభివృద్ధి ప్రయోజనాలు ఎక్కువగా అందించడం ప్రణాళికల ఆశయం.
- ప్రజా స్వామ్యం, సమానత్వం, మార్గాలుగా భారత ఆర్థిక ప్రణాళికలు కొనసాగుతున్నాయి.
- ప్రణాళికల నిర్ధిష్ట లక్ష్యాలు.

ప్రణాళిక	సంవత్సరం	లక్ష్యం
1	1951–56	వ్యవసాయ రంగం అభివృద్ధి
2	1956 – 61	భారీ పరిశ్రమ ప్రాధాన్యత
3	1961 – 66	వ్యవసాయం, స్వయం సమృద్ధి

వార్షిక ప్రణాళికలు – 1966 – 67, 1967 – 68, 1968 – 69

4	1969 – 74	పేదరిక నిర్మూలన, గరీభీ హఠావో
5.	1974 – 79	పేదరిక నిర్మూలన, స్వయం సమృద్ధి
6.	1978 – 83, 1980–85	పేదరిక నిర్మూలన,
7.	1985 – 90	ఆహారోత్పత్తి, ఉపాధికల్పన

8.	1992 – 97	వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి ధరల నియంత్రణ, జనాభా నియంత్రణ
9.	1997 – 2002	జాతీయాదాయ పెరుగుదల
10.	2002 – 2007	ఉపాధికల్పన, స్వయం సంవృద్ధి

1. ప్రణాళికల విజయాలను, అపజయాలను పేర్కొనండి? (4 మార్కులు)

ప్రణాళికలు – విజయాలు

1. మౌలిక వస్తువుల ఉత్పత్తిలో పెరుగుదల
2. నికర దేశాయ ఉత్పత్తి పెంపుదల
3. పొదుపు, పెట్టుబడులు పెరిగాయి
4. ఆహార పంటల్లో స్వయం సంవృద్ధి సాధించడం జరిగింది
5. పారిశ్రామిక రంగం పురోగతి.
6. రవాణా, నీటిపారుదల, టెలికమ్యూనికేషన్స్‌లో వృద్ధిని సాదించాం.
7. విద్యా, సాంకేతిక రంగాల్లో తగిన అభివృద్ధి సాధ్యమైంది.
8. అవస్థాపన సౌకర్యాలు వృద్ధిచెందాయి.

ప్రణాళికలు – అపజయాలు

1. పేదరికం, నిరుద్యోగం పూర్తిగా తగ్గలేదు.
2. ఆదాయ, సంపదల్లో అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి.
3. భూయాజమాన్య పద్ధతులు అనుకున్న సత్ఫలితాలు ఇవ్వలేదు.
4. భూ సంస్కరణలు పూర్తిగా అమలు కాలేదు.

2. ప్రణాళికల లక్ష్యాలు ఏవి? (2 మార్కులు)

సాధారణ లక్ష్యాలు

a) జాతీయాదాయాన్ని పెంచి జీవన ప్రమాణాన్ని పెంచుట.

b) మౌళిక, భారీ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పారిశ్రామికీకరణ వేగవంతం చేయడం

c) ఉపాధి అవకాశాల విస్తరణ

d) ఆదాయ, సంపదల అసమానతలను తగ్గించి పంపిణి న్యాయం చేకూర్చుడం.

3. ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక ముఖ్య లక్ష్యం ఏది? (1 మార్కు)

గ్రామీణాభివృద్ధి, జనాభానియంత్రణ, ధరల నియంత్రణ, ఆహార భద్రత తాగునీరు, అవస్థాపన రంగాలను ధృడపర్చడం.

ఖాళీలను పూరించండి

1. ..... సంవత్సరంలో ప్రణాళికా సంఘం ఏర్పాటైంది.
2. ప్రణాళికల అంతిమ లక్ష్యం .....
3. ప్రస్తుత పంచవర్ష ప్రణాళిక .....
4. 'గరీబీ హఠావో' పథకం ..... ప్రణాళిక కాలం.
5. భారీ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చిన ప్రణాళిక .....

జవాబులు

1. 1950 సం॥ 2. సమసమాజస్థాపన 3. 11వ 4. నాల్గవ 5.2వ పంచవర్ష ప్రణాళిక

జతపరచండి:

1. ప్లానింగ్ కమీషన్	( ) A) మొదటి పంచవర్ష ప్రణాళిక
2. వ్యవసాయాభివృద్ధి	( ) B) 5వ ప్రణాళిక
3. భారీ పరిశ్రమలు	( ) C) 7వ ప్రణాళిక
4. పేదరిక నిర్మూలన, స్వయంవృద్ధి	( ) D) సమ సమాజ స్థాపన
5. 'గరీబీ హఠావో'	( ) E) 10వ ప్రణాళిక
6. స్వయం సంవృద్ధి	( ) F) ప్రణాళికల అంతిమ లక్ష్యం
7. ఆహారోత్పత్తి, ఉపాధికల్పన	( ) G) మూడవ ప్రణాళిక
8. పంపిణీ న్యాయం	( ) H) నాల్గవ ప్రణాళిక
9. ఉపాధి కల్పన, స్వయం సంవృద్ధి	( ) I) రెండవ పంచవర్ష ప్రణాళిక
10. సమ సమాజ స్థాపన	( ) J) 1950 మార్చి

జవాబులు

1 – J 2 – A 3 – I 4 – B 5 – H 6 - G 7 - C 8 - D

9 - E 10 - F